సైనికుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయొద్దు

నిజాంపేట్: ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి కనీస అవగాహన లేకుండా సైనికుల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని, ఇది సరికాదని బీజేపీ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి చక్రధర్ అన్నారు. ఈ మేరకు శుక్ర వారం ఓ ప్రకటన విడుదల చేశారు. యుద్ధం తాత్కాలిక విరమణకు ట్రంప్‌కు సంబంధం లేదన్నారు. మన రఫేల్ యుద్ధ విమానాలను పాక్ కూల్చేసిందనే అసత్యాలను మాట్లాడటం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నిం చారు. సైనికుల వెంట ప్రతి భారతీయ పౌరుడు ఉన్నాడని తెలియజేయడానికి సైన్యా నికి మద్దతుగా తిరంగా ర్యాలీ బీజేపీ నిర్వహిం చిందన్నారు.

టీజేఎఫ్ రజతోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: జర్నలిస్టుల సమస్యలను పరి ష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోం దని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శుక్రవారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం(టీ జేఎఫ్) రజతోత్సవాల వాల్ పోస్టర్ ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో గణేష్‌రెడ్డి, రాజిరెడ్డి, ప్రవీణ్, సుధీర్, వెంకట్, సాయి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ఆర్థిక చేయూత



దివ్యాంగుడికి చెక్కును అందజేస్తున్న సాత్విక

జగద్గిరిగుట్ట: పుట్టిన రోజు వేడుకలకు వృథా ఖర్చులు చేయకుండా పేదలకు చేయూతనం దించాలని హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఫౌండర్ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన కుమార్తె సాత్విక పదవ జన్మదినాన్ని పురస్క రించుకుని ఓ దివ్యాంగుడికి వ్యాపార పెట్టుబడి నిమిత్తం ఆర్థిక సహాయం అందజే శారు. సాత్విక కేక్ కట్ చేసి సదరు చెక్కును దివ్యాంగుడికి అందజేసింది. కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ సభ్యులు నగేష్ దేవి, సాజిత్, వీరేందర్ సింగ్, రాథోడ్ ఝాన్సీ, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబీర్ చెరువును ఆహ్లాదంగా తీర్చిదిద్దుతాం

బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద్



చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, పీఏసీ చైర్మన్ గాంధీ తదితరులు

నిజాంపేట్: ప్రగతినగర్ ప్రజలకు ఒక ఆహ్లాదక రమైన పర్యావరణ వనరుగా అంబీర్ చెరువును అభివృద్ధి చేస్తామని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివే కానంద్ అన్నారు. శుక్రవారం నిజాంపేట్ మున్సి పల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లోని అంబీర్ చెరువు అభివృద్ధి, పరిరక్షణ పనులపై పీఏసీ చైర్మన్ గాంధీ, సంబంధిత శాఖ అధికారులతో కలిసి చెరు వును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రగతినగర్ నుంచి వచ్చే మురికి నీటిని అంబీర్ చెరువులో కలవకుండా డైవర్షన్ చేసి శంషీగూడ ఔట్‌లెట్‌లో కలిపి చెరువును కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. దీనికోసం రూ.90లక్షలతో రూపొందించిన పనుల ప్రణాళి కను త్వరగా చేపట్టి, రానున్న వర్షాకాలంలోపే నిర్మాణం పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమి షనర్ సాబేర్ అలీ, ఇరిగేషన్ శాఖ డీఈఈ సరేంద్ర, ఏఈఈ లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, నాయకులు సాంబశివారెడ్డి, స్టాలిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలమురుగన్ ఆలయ వార్షికోత్సవం



ఎమ్మెల్యే వివేకానంద్‌కు చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

జీడిమెట్ల: బాలమురుగన్ స్వామి ఆశీస్సులతో ప్రజ లందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. శుక్రవారం సుభాష్‌నగర్‌లో తమిళ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలమురుగన్ ఆలయ మొదటి వార్షికోత్స పూజ లకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మధురై నుం చి వచ్చిన పూజారులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి నాగదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వ హించిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ గుడిమెట్ల హేమలతా సురేష్‌రెడ్డి పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించారు. కార్యక్రమంలో తమిళ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టాయి స్వామి, ఉపాధ్యక్షులు గణేషన్, జనరల్ సెక్రటరీ చిన్న స్వామి, ట్రెజరర్ పి.భాస్కర్, జాయింట్ సెక్రటరీ ఎస్.ఆనందం, ధర్మరాజు, రవి, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రమాద బీమా బాండ్ల పంపిణీ



మేస్త్రీలకు బీమా బాండ్లను అందజేస్తున్న టెక్నికల్ ఇంజనీర్ శివ కుమార్

కుత్బుల్లాపూర్: భారతి సిమెంట్ అల్ట్రాఫస్ట్ పేరుతో ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్ 5 స్టార్ గ్రేడ్ తెలంగాణలో విడుదల చేసిందని ఆ సంస్థ సీనియర్ టెక్నికల్ ఇం జినీర్ శివ కుమార్ అన్నారు. శుక్రవారం సూరారం లోని రాయల్ ట్రేడర్స్ డీలర్ దుకాణంలో తాపీ మేస్త్రీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో లభించే ఇతర సిమెంట్ బ్రాండ్‌లతో పోలిస్తే భారతి అల్ట్రా ఫస్ట్‌తో నిర్మాణ ప్రక్రియ చాలా వేగవంతంగా పూర్త వుతుందని, ముఖ్యంగా స్లాబ్‌లు, పిల్లర్లు, బ్రిడ్జిలు, రహదారులకు సరైన ఎంపిక అన్నారు. అల్ట్రాఫాస్ట్ వినియోగదారులకు ఉచిత సాంకేతిక సహాయం అందచేస్తామని, స్లాబ్ కాంక్రెట్ సమయంలో నిపుణులైన భారతి సిమెంట్ ఇంజినీర్లు సైట్ వద్దకే వచ్చి సహాయపడతారని తెలిపారు. 20 మంది తాపీ మేస్త్రీలకు రూ. లక్ష విలువ చేసే ప్రమాద బీమా బాండ్లను అందచేశారు. కార్యక్రమంలో డీలర్లు సంగప్ప, తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు.

‘ఒక మార్పు- అభివృద్ధికి మలుపు’ పై సమీక్ష



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి

కుత్బుల్లాపూర్: వంద రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను అధికారులు విజయవంతం చేయాలని కొం పల్లి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జూన్ 2 నుంచి సెప్టెంబరు 10 వరకు కొనసాగే ‘ఒక మార్పు- అభివృ ద్ధికి మలుపు’ కార్యక్రమంపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. వంద రోజుల పాటు మున్సిపల్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ల పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు సమన్వయంతో పని చేయాలన్నారు. సమా వేశంలో ఇంజనీరింగ్, పారిశుద్ధ్యం తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలి



వేంకటేశ్వర కాలనీ వెస్ట్‌లో పర్యటిస్తున్న భరతసింహారెడ్డి

కుత్బుల్లాపూర్: ప్రజా సమస్యలను పరిష్కరించేం దుకు అధికారులు చొరవ చూపాలని బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్ వేంకటేశ్వర కాలనీ వెస్ట్‌లో శుక్రవారం ఆయన పర్యటించారు. తాగునీ టిలో కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయని కాలనీ వాసులు ఆయన దృష్టికి తెచ్చారు. జలమం డలి అధికారులకు ఫోన్ చేసి తగు చర్యలు తీసుకో వాలని ఆయన కోరారు. కాలనీకి మంజూరైన రోడ్డు, ఇతర అభివృద్ధి పనులను స్థానికులకు ఇబ్బంది కలు గకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సతీష్ చక్రవర్తి, అంజనేయులు, నరేంద్ర, ప్రదీప్, సిద్ధిరాములు, కాలనీ వాసులు రవీంద్ర, బాలరాజ్ యశ్వంత్, మహేష్, శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

వివాహేతర సంబంధాన్ని ప్రశ్నించినందుకు హత్య



మృతి చెందిన డానేష్

సుభాష్‌నగర్: తల్లితో వివాహేతర సంబంధం పెట్టుకున్న వ్యక్తిని నిలదీసినందుకు సదరు వ్యక్తిపై కత్తులతో దాడి చేసి హత్య చేసిన ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సూరారం పోలీసుల కథనం ప్రకారం.. ఆజాం సయ్యద్, భార్య దంపతులకు ముగ్గురు సంతానం. ఇందులో ఇద్దరు ఆడ, ఒక మగ ఉండగా అందరి పెళ్లిళ్లు అయి పోయి వేర్వేరు ప్రాంతాల్లో ఉంటున్నారు. ఆజం సయ్యద్ నుంచి భార్య కొంతకాలం క్రితం విడిపోవ డంతో సదరు మహిళా జగద్గిరిగుట్టలో ఒంటరిగా ఉంటుంది. సమీపంలో ఉండే బిలాల్ (32) అనే వ్యక్తితో కొంతకాలంగా ఆమె వివాహేతర సంబం ధం కొనసాగిస్తోంది. ఈ విషయమై అనుమానం వచ్చిన బోరబండలో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్న సదరు మహిళ కుమారుడు డానేష్ (27) పలు మార్లు బిలాల్‌ను హెచ్చరించాడు. కొన్ని రోజులుగా వీరి మధ్య మాటల యుద్ధం నడుస్తుంది. తాజాగా బిలాల్ గురువారం అర్ధరాత్రి డానేష్‌కు ఫోన్ చేసి మాట్లా డుకుందామని పిలిపించాడు. బిలాల్ స్నేహితుడు అస్లాం (23) తో కలిసి డానేష్‌ను గాజులరామారంలోని చిం తల చెరువుకు పిలిపించాడు. అక్కడ మద్యం తాగి వారి మధ్య మాట పెరగడంతో బిలాల్, అస్లాంలు తమ వెంట తెచ్చుకున్న కత్తులతో ముకుమ్మడిగా డానేష్‌పై దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెం దాడు. అదే రాత్రి సూరారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మృతదేహం కనిపించింది. అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. నిందితులిద్దరూ పోలీసు అదుపులో ఉన్నట్లు సమాచారం.

విషాదం మిగిల్చిన విహారయాత్ర

- ఎన్‌హెచ్-44పై ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు
- ప్రమాదంలో తల్లీకూతురు మృతి
- ప్రాణాలతో బయటపడిన తండ్రి, మరో కుమార్తె

ఎర్రవల్లి: విహారయాత్ర ఓ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన జోగుళాంబ గద్వాల జిల్లా, ఎర్రవల్లి మండలం, మునగాల సమీపంలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. ఎస్ఐ వెంకటేశ్ వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని నిజాంపేటకు చెం దిన ఎర్ర వెంకటబాబ్జి సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ఈ నెల 24న భార్య శ్రావణి (38), కుమార్తెలు లక్ష్మీసహస్ర, సాయిచైత్ర (7)లతో కలిసి కారులో ఊటీ విహారయాత్రకు వెళ్లారు. గురువారం తెల్లవారుజామున తిరిగి హైదరాబాద్ బయలుదేరారు. మునగాల శివారులో జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వేగం గా ఢీకొట్టింది. ప్రమాదంలో కారు ముందుభాగం పూర్తిగా ధ్వంసం కాగా.. వెంకటబాబ్జి భార్య శ్రావణి అక్కడికక్కడే మృతి చెందింది. చిన్న కుమార్తె సాయిచైత్రను కర్నూలు ఆసుపత్రికి తర లించారు. చికిత్స పొందుతూ మృతిచెందింది. గాయాలతో బయటపడిన వెంకటబాబ్జి, లక్ష్మీస హస్రలను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిం చారు. వెంకటబాబ్జి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కల్యాణ మండపానికి భూమి పూజ



కల్యాణ మండప భూమి పూజలో కొలన్ హన్మంత్ రెడ్డి

జగద్గిరిగుట్ట: డివిజన్ పరిధిలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కల్యాణ మండప నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ జరిగింది. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు. నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలన్నారు.